రెడ్డిపల్లిలో పైప్‌లైన్ పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

రెడ్డిపల్లి గ్రామంలో రూ.4 లక్షలతో నిర్మించునున్న వాటర్ పైప్లైన్ పనులకు శుక్రవారం గ్రామ సర్పంచి కరాటం ప్రసన్న ప్రవీణ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అలాగే త్వరలో రూ.15 లక్షల వ్యయంతో వంతెన పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యురాలు సత్తి ఆదిలక్ష్మి, సూరిబాబు, మాజీ సర్పంచ్ కరాటం సూర్య భాస్కరరావు, కార్యదర్శి గణపతి, సచివాలయం సిబ్బంది గుత్తుల పార్థు, నెల్లి వెంకటలక్ష్మి, నల్లా సతీష్, రేలంగి నారాయణరావు రాజులపూడి మహేష్,వై బాబులు తదితరులు పాల్గొన్నారు.

శంకుస్థాపన చేస్తున్న సర్పంచ్

ఉపాధి బకాయిలు విడుదల చేయాలి

- నేడు ముఖ్యమంత్రి చంద్రబాబును కలుస్తాం
- వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కారెం వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

ఉపాధి హామీ వేతన బకాయిలు విడుదల చేయడంలో ప్రభుత్వ నిర్లక్ష్యం పూర్తిగా కనబడుతుందని, తక్షణం నిధులు విడుదల చేసే చర్యలు రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాలని ని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కారెం వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ ఉపాధి బకాయిలపై శనివారం గున్నేపల్లి లో జరిగే బహిరంగ సభలో సిఎం చంద్రబాబును కలసి వినతిపత్రం అందిస్తామన్నారు. వేతన బకాయిలు విడుదల కాకపోవడంలో కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వీటిని ప్రభుత్వం దష్టికి తీసుకెళ్తామన్నారు. ఉపాధి పర్యటనలో భాగంగా శుక్రవారం అమలాపురం మండలం పేరూరు గ్రామంలో ఉపాధి కూలీలను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నంలో భాగంగా ఉపాధి కూలీలకు సకాలంలో వేతనాలు ఇవ్వకుండా కూలీల నోటితోనే ఈ చట్టం మాకు వద్దు అని చెప్పించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. అందులో భాగంగానే ఈ జిల్లాలో సుమారు 60 కోట్ల రూపాయలు వేతన బకాయిలు విడుదల చేయకుండా కేంద్రప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తేవడం లేదని, నిదులు విడుదల చేయాలని కోరుతూ నేడు సిఎం సభలో చంద్రబాబును కలిసి వినతి పత్రం అందజేస్తామన్నారు. అలాగే ఎన్నికల ముందు చంద్రబాబు పనులు లేని కాలంలో వ్యవసాయ కార్మికులకు ఆరు నెలల పాటు రూ.6 వేలు ప్రతి కుటుంబానికీ వేస్తామని హామీ ఇచ్చారన్నారునప అది నేటికీ ఆచరణకు నోచుకోలేదని సిఎం సభలో ఈ అంశాన్ని కూడా లేవనెత్తుతామని ఆయన ఈసందర్భంగా తెలిపారు.ఈ పర్యటనలో జిల్లా నాయకులు పి.శివ, మేట్లు జల్లి సీతామహలక్ష్మి, జల్లి దుర్గాభవాని, గుబ్బల పార్వతి, ఎన్ నాగరాజు, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నిధులు విడదల చేయకపోవడం దుర్మార్గం

ముమ్మిడివరం: కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు కొమ్ము కాస్తూ, ఉపాధి కూలీల బకాయిలకు నిధులు కేటాయించకపోవడం దుర్మార్గపు చర్య అని జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం పేర్కొంది. మండలంలోని కొత్తలంక పంచాయతీ పరిధిలో పలు గ్రామాల్లో ఉపాధి పనులు జరుగుతున్న ప్రాంతాలను శుక్రవారం వ్యవసాయ కార్మిక సంఘం సభ్యుల బృందం పర్యటించింది. ఈ సందర్భంగా ఉపాధి పనుల్లో కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకుంది. ఉపాధి పనులు జరిగే ప్రాంతాల్లో కనీస మౌళిక సదుపాయాలైన తాగునీరు, టెంట్, మెడికల్ కిట్, మజ్జిగ వంటి వాటిని కల్పించకపోవడంతో కూలీలు వడదెబ్బ కు గురవుతున్నారని, వేసవి సమయంలోనూ రెండు పూటలా మస్టర్ వేయాలనే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, మెట్లకు ప్రోత్సాహక నగదుగా అందించే రూ.ఐదు అందించాలని బృందం దృష్టికి తీసుకువచ్చారు. అలాగే ప్రతీ కూలీకి 200 రోజులు పని దినాలు కల్పించాలని, రోజు వారి కూలీ రూ.600 పెంపు చేయాలని డిమాండ్ చేశారు. కూలీల మొర విన్న జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం బృందం సభ్యులు పి.శివ, జి.దైవవాణి, పి.అలేఖ్యలు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని విస్మరించి కార్పొరేషన్లకు రాయితీలు ఇస్తూ దేశ ఆర్థిక వ్యవస్థను భ్రష్టు పట్టిస్తోందని అన్నారు. దీనికి నిదర్శనమే కేంద్ర బడ్జెట్లో ఉపాధి పనులకు రూ.2.50 లక్షల కోట్లు కేటాయించాల్సి ఉండగా కేవలం రూ.80 వేల కోట్లు మాత్రమే కేటాయించి పేదల కడుపుకొట్టిందని దుయ్యబట్టారు. జిల్లా వ్యాప్తంగా ఉపాధి కూలీలకు ఇవ్వాల్సిన రూ.55 కోట్లు బకాయిలు మంజూరు చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు.ఉపాధి పథకాన్ని నిర్వీర్యం చేసే ఎత్తుగడలను కూలీలంత ఐక్య పోరాటాలు చేసి కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మెట్లు జి నాగలక్ష్మి, వై మాల శ్రీ, ఎస్ మానస, వై సువర్ణలతో పాటు కూలీలో పాల్గొన్నారు.

పేరూరులో ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న కారెం వెంకటేశ్వరరావు

కొత్తలంకలో మాట్లాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘ బృందం

నేడు పింఛన్ల పంపిణీకి ఏర్పాట్లు

ప్రజాశక్తి -మామిడికుదురు

మండల పరిధిలో9,805 మంది లబ్ధిదారులకు ఎన్‌టిఆర్ భరోసా పింఛన్ల నేడు శనివారం పంపిణీ చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని ఎంపిడిఒ కె.వెంకటేశ్వరరావు తెలిపారు. లబ్ధిదారులకు పంపిణీ చేసేందుకు రూ.4,12,69,500రూ లు నిధులు విడుదలయ్యా అన్నారు. సచివాలయ ఉద్యోగులు ఇంటింటికీ వెళ్లి పింఛన్ల పంపిణీ చేస్తారని తెలిపారు. వచ్చే నెల 1వ తేదీ ఆదివారం సెలవు కావడంతో ముందుగా పంపిణీ చేస్తున్నామన్నారు. ఎవరైనా పింఛన్ తీసుకోకపోతే సోమవారం సచివాలయానికి వచ్చి తీసుకోవాలని పేర్కొన్నారు. లబ్ధిదారులు అందరూ ఈ విషయాన్ని గుర్తించాలన్నారు.

ముమ్మిడివరం మండలం సిహెచ్.గున్నేపల్లిలో ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్

ముఖ్యమంత్రి పర్యటనకు సర్వం సిద్ధం

ప్రజాశక్తి - ముమ్మిడివరం, కాట్రేనికోన

సిఎం చంద్రబాబు శనివారం ప్రారంభించనున్న బంగారు కుటుంబం కార్యక్రమంతో పాటు పలు అభివద్ధి కార్యక్రమాలకు ఏర్పాటు సర్వం సిద్ధం చేసినట్లు కలెక్టర్ మహేష్ కుమార్ స్పష్టం చేశారు. ముమ్మిడివరం నియోజకవర్గ పరిధిలోని ముమ్మిడివరం, కాట్రేనికోన మండలాల్లో శనివారం ముఖ్యమంత్రి బంగారు కుటుంబం కార్యక్రమం ప్రారంభించడంతో పాటు పలు అభివద్ధి కార్యక్రమాల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు విచ్చేస్తున్నారు. ఈ కార్యక్రమాల విజయవంతానికి అవసరమైన ముందస్తు పటిష్ట చర్యలను శుక్రవారం కలెక్టర్ మహేష్ కుమార్, కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, ప్రభుత్వ విప్, ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు, సిఎం పర్యటన కన్వీనర్ పెందుర్తి వెంకటేష్, జిల్లా ఎస్పి కష్ణారావు లతో కూడిన బందం పరిశీలించింది.సిహెచ్ గున్నెపల్లి లో హెలిప్యాడ్, చెయ్యేరు గ్రామంలోని ప్రజా వేదిక, చెరువు పూడికతీత పనులు, పార్టీ క్యాడర్ సమావేశం జరిగే ప్రాంతాలను సందర్శించి ఏర్పాట్లను వీరు పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మహేష్ కుమార్ మాట్లాడుతూ అధికారులు వారికి కేటాయించిన విధులను సమర్ధవంతంగా అమలు జరిగేలా చూడాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ లు కె.మాధవి, పి.శ్రీకర్, డి.అఖిల, సర్వ శిక్ష అభియాన్ సహాయ ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్ జి మమ్మీ, ట్రాన్స్కో ఎస్‌ఇ ఎస్ రాజబాబు, పంచాయతీ రాజ్ ఎస్ఇ పి.రామకృష్ణారెడ్డి, రక్షిత మంచినీటి సరఫరా ఎస్ఇ ఎన్‌వి.కృష్ణారెడ్డి మరియు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

7వ రోజుకు ఇంజినీరింగ్ కార్మికుల సమ్మె

ప్రజాశక్తి - మండపేట

ఏళ్ల తరబడి పురపాలక సంఘం లో పని చేస్తున్న తమకు న్యాయం చేయాలని కోరుతూ తలపెట్టిన ఇంజినీరింగ్ కార్మికుల సమ్మె 7వ రోజుకు చేరింది. మండపేట మున్సిపల్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన దీక్షా శిబిరంలో శుక్రవారం కార్మికులు కళ్ళకు గంతలు కట్టుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు పాలపర్తి సుబ్బారావు మాట్లాడుతూ తమకు కనీస వేతన చట్టం అమలు చేయాలని, కార్మికులకు ప్రభుత్వ పథకాలన్ని అమలు చేయాలని కోరారు. ఆ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులుపాలపర్తి సుబ్బరాజు ,సవరపు సంతోష్, మత్తాల రమేష్, తలాటి వెంకన్న, పిట్టా ప్రవీణ్, గంటి నవీన్ కుమార్, వాసంశెట్టి వాసు, కప్పల సురేంద్ర, కప్పల అన్నవరం, మందపాటి గన్నియ్య, కొండేపూడి వెంకటేశ్వరులు తదితరులు పాల్గొన్నారు.

కళ్లకు గంతలు కట్టుకుని ఇంజినీరింగ్ కార్మికుల నిరసన

కిశోర బాలికలకు అవగాహన

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని చెముడులంక పంచాయతీ కార్యాలయంలో బాలల హక్కులు వాటి సంరక్షణ చట్టంపై ప్రత్యేక కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం కిశోర బాలికలకు ప్రత్యేక అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన ఐసిడిఎస్ సూపర్‌వైజర్ బి.వరలక్ష్మి దేవి మాట్లాడుతూ కిశోర వికాసంలో భాగంగా విద్య హక్కు చట్టంపై శిక్షణ ఇచ్చారు. అలాగే కిశోర బాలికలకు పోక్సో చట్టంపై తప్పకుండా అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ చట్టం ప్రకారం 18 ఏళ్ల లోపు బాలల మనుగడ, వారి సంరక్షణ, భాగస్వామ్యం, అభివద్ధిని, సార్వత్రిక హక్కులను ఆకాంక్షిస్తూ వారు వివరించారు. ఈ కార్యక్రమంలో విఎఎలు వెంకటలక్ష్మి, విజయలక్ష్మి ఎఎన్‌ఎంలు బి.మంగాదేవి, యు.జ్యోత్స్నారాణి, అంగన్‌వాడీలు యు.సుశీల, కె.సూర్యకుమారి, జి.సత్యవతి, వి.రామలక్ష్మి, కె.జ్యోతి, ఆశాలు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి - రాజోలు

స్థానిక రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం రాజోలు రోటరీ భవనంలో మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు రోటరీ అధ్యక్ష, కార్యదర్శులు కాసు శ్రీనివాస్,కార్యదర్శి కోదాటి సోమరాజు తెలిపారు. మెడ్ యునైటెడ్ ఆసుపత్రి వైద్యులు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో దార్ల పెదబాబు, నామన షన్ముఖ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సిఐటియు ఆవిర్భావ దినోత్సవం

పల్లంకుర్రులో సిఐటియు జెండా ఆవిష్కరించిన దుర్గాప్రసాద్

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలో సిఐటియు ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. **కాట్రేనికోన:** మండలంలోని పల్లంకుర్రు సంత మార్కెట్ వద్ద శుక్రవారం సిఐటియు ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిచారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు జి దుర్గా ప్రసాద్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఐటియు 1970లో ఆవిర్భవించిందన్నారు. నాటి నుంచి నేటి వరకు అవిశ్రాంత పోరాటాలు నిర్వహిస్తూ, కార్మిక వర్గానికి వెన్నుదన్నుగా ఉంటూ పదుల సంఖ్యలో కార్మిక చట్టాలు సాధించుకుని కార్మికులకు రక్షణ కవచంగా నిలిచిందని అన్నారు. భారతదేశంలో ఉన్న అన్ని వర్గాల కార్మికుల సమస్యల పై పోరాటం చేసి వారి కష్టాలు తీర్చేది సిఐటియు జెండానే అని అన్నారు. మే నెల అంటేనే కార్మికుల నెలగా కార్మికులంతా గుర్తుపెట్టుకోవాలన్నారు. మే 1వతేదీన ఎర్రజెండా పుడితే భారతదేశంలో మే 30 న సిఐటియు ఆవిర్భవించింది అన్నారు, కార్మికులలో కుల, మత ప్రాంత భేదాలు లేకుండా దేశ సమైక్యత నింపుతూ, కార్మిక వర్గ రాజ్య స్థాపన లక్ష్యంగా, కార్మిక వర్గ కష్టాల విముక్తి ధ్యేయంగా సిఐటియు పోరాటాలు చేస్తుందని ఆయన కొనియాడారు, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 44 లేబర్ చట్టాలు రద్దు చేసి, 4 లేబర్ కోడ్స్ తీసుకువచ్చిందని ఇవి కార్మికులకు ఉరితాడుగా మారినాయని వాపోయారు. నాలుగు లేబర్ కోడ్స్ రద్దు, 44 లేబర్ చట్టాల అమలుకై జులై 9న దేశవ్యాప్తంగా కార్మికుల సమ్మె జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు, అనంతరం కార్మికులందరికీ సిఐటియు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికుల సంఘం నాయకులు విప్పర్తి మోహన్‌రావు, మండల సిఐటియు కన్వీనర్ విత్తనాల రాంబాబు, భవన నిర్మాణ కార్మిక సంఘం కోశాధికారి రాయపురెడ్డి కృష్ణ, వాకపల్లి సురేష్, రాపాక రాధాకష్ణ, గంజా సత్తిబాబు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. **మండపేట:** అన్ని వర్గాల కార్మికుల సమస్యలు పై పోరాటం చేసి వారి కష్టాలు తీర్చేది సిఐటియు జెండానే అని సిఐటియు జిల్లా కోశాధికారి కె.కృష్ణవేణి అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద సిఐటియు పట్టణ నాయకులు నరేంద్ర కుమార్ ఆధ్వర్యంలో సిఐటియు ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించి పార్టీ జెండా ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కష్ణవేణి మాట్లాడుతూ సిఐటియు 1970లో ఆవిర్భవించిందని నాటి నుంచి నేటి వరకు అవిశ్రాంత పోరాటాలు నిర్వహిస్తోందన్నారు. నాలుగు లేబర్ కోడ్స్ రద్దు, 44 లేబర్ చట్టాల అమలుకై జులై 9వ తేదీ దేశవ్యాప్తంగా కార్మికుల సమ్మె జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు, అనంతరం కార్మికులందరికీ సిఐటియు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి.కొండ, పి.శ్రీనివాస్, లోవరాజు, మణికంఠ, వి.గణేష్, ఇంజిమల్ల చిన్న, చిరంజీవి, అప్పారావు, ఆశా కార్యకర్తలు, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.**ముమ్మిడివరం:** దోపిడీ, పీడన ల నుండి కార్మికులకు విముక్తి కల్పించడానికి ఏర్పడిన జెండా సిఐటియు అని పలువురు పేర్కొన్నారు. నగర పంచాయతీ పరిధిలోని స్థానిక బల్లగేటు సెంటర్‌లోని సిఐటియు కార్యాలయంలో సిఐటియు 55వ ఆవిర్భావ వేడుకలు మండల శాఖ అధ్యక్షుడు నిమ్మకాయల వెంకటేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా తొలుత సిఐటియు జెండాను వెంకటేష్ ఎగురవేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడ సిఐటియు నిరంతరం కార్మికుల శ్రేయస్సుకై పోరాటాలు సాగిస్తూ కార్మికుల మన్ననలు పొందిందన్నారు. నేడు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటం చేస్తూ కార్మికుల పక్షాన నిలిచిందని పేర్కొన్నారు. కేంద్రం నిరంకుశంగా అమలు చేయనున్న 4 లేబర్ కోడ్ చట్టాలకు వ్యతిరేకంగా జూలై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు అంతా పాల్గొని కార్మిక ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాము బాలయ్య, దొమ్మేటి వీర రాఘవులు, లక్ష్మణ రావు, రాంబాబు, శ్రీను,ప్రసాద్ లతో పాటు పలువురు పాల్గొన్నారు.

మండపేటలో మాట్లాడుతున్న కె.కృష్ణవేణి

ముమ్మిడివరంలో సిఐటియు జెండా ఎగురవేస్తున్న వెంకటేష్

వెన్నుపోటు దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

ప్రజాశక్తి - రామచంద్రపురం

ఎన్నికల్లో సూపర్ సిక్స్ అంటూ అమలు కాని హామీలను ఇచ్చి ప్రజలను మోసగించి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వానికి నిరసన తెలియజేస్తూ జూన్ నెల 4 న తలపెట్టిన ప్రజలు వెన్నుపోటు దినోత్సవం విజయవంతం చేయాలని వైసిపి ఇంచార్జ్ యువజన విభాగం నాయకులు పిల్లి సూర్య ప్రకాష్ పిలుపునిచ్చారు. వైసిపి కార్యాలయంలో శుక్రవారం ఈ మేరకు పార్టీ ప్రజాప్రతినిధులతోనూ, నాయకులతోను సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో సూర్య ప్రకాష్ మాట్లాడుతూ ప్రజలను వంచించి, మోసగించి, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయలేదని విమర్శించారు. జూన్ 4న రామచంద్రపురం పట్టణం లోని మున్సిపల్ కార్యాలయం ఎదురుగా గల వైయస్‌ఆర్ విగ్రహం వద్ద వినతిపత్రం అందజేస్తామన్నారు. అక్కడ నుంచి ర్యాలీగా ఆర్‌డిఒ కార్యాలయానికి వెళ్లి డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందజేస్తామని ఈ కార్యక్రమానికి మున్సిపల్ ఛైర్మన్లు, కౌన్సిలర్లు, మండల పరిషత్ అధ్యక్షులు, సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు కార్యకర్తలు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వైసిపి నాయకులు పెట్ట శ్రీనివాస్, వాసంశెట్టి శ్యామ్, గాదంశెట్టి శ్రీదేవి శ్రీధర్, ఎంపిపి అంబటి భవాని, మహిళ విభాగం నాయకులు ఎల్లమెల్లి సతీష్ కుమారి, అంబటి తుకారాం, పలు గ్రామాల సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న పిల్లి సూర్యప్రకాష్

అన్ని రంగాల్లో కూటమి ప్రభుత్వం విఫలం

కపిలేశ్వరపురం: ఏడాది కాలంలోనే కూటమి ప్రభుత్వం ప్రజలకు అన్ని రంగాల్లోనూ విఫలమైందని మండపేట నియోజకవర్గ కోఆర్డినేటర్, ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు అన్నారు. శుక్రవారం కపిలేశ్వరపురం మండలం అంగరలో వైసిపి మండల కార్యాలయంలో గ్రామ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలతో సమావేశం జరిగింది. జూన్ 4న కూటమి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ 'వెన్నుపోటు దినం'గా పాటించాలని పార్టీ అధ్యక్షులు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన పిలుపును అమలు చేసేందుకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి సభ్యుడు పుట్టపూడి వీర వెంకట సూర్యనారాయణ, మేడిశెట్టి దుర్గారావు, సిరిపురపు శ్రీనివాస్, ఎంపిటిసి సభ్యులు పలివెల మధు, యర్రంశెట్టి నాగేశ్వరరావు, సర్పంచ్ కుక్కల వీరన్న, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రేషన్ వాహనాల రద్దుపై హర్షం

ప్రజాశక్తి - మండపేట

చౌక ధరల దుకాణాల ద్వారా సరుకులు పంపిణీ చేయాలన్న నిర్ణయంపై కపిలేశ్వరపురం మండల రేషన్ డీలర్లు హర్షం వ్యక్తం చేశారు మండపేట టిడిపి కార్యాలయంలో కపిలేశ్వరపురం మండల రేషన్ డీలర్లు శుక్రవారం రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావును మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో సిహెచ్.కొండబాబు, వార సుబ్బారావు, కె.విజయ్ కుమార్, మాత వెంకటరమణ, ఎం.రామకృష్ణయ్య, దుర్గ భవాని, సాదే శ్రీదేవి, పలివెల వెంకటరమణ, రేషన్ డిపో డీలర్లు, తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



అందరికీ అందుబాటులో శ్రీరామ

- టెన్త్ వరకూ రూ. 8 వేలే ఫీజు
- మధ్యతరగతికి వరం శ్రీరామ పబ్లిక్ స్కూల్

లక్ష్మీ గణేష్,ప్రిన్సిపల్

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

ఇక్కడ లక్షల ఫీజులు కట్టక్కర్లేదు.. వేలకు వేలు పుస్తకాలకు పోయినక్కర్లేదు.. ఒకటి నుంచి పదవ తరగతి వరకు కేవలం రూ.8వేలు ఫీజు కడితే చాలు. పుస్తకాలు ఫ్రీగా ఇచ్చి మరి చదువు చెబుతారు. ప్రిన్సిపల్ లక్ష్మీ గణేష్ (ఎంఎ గోల్డ్ మెడలిస్ట్, బిఇడి), వైస్ ప్రిన్సిపల్ నాగలక్ష్మి (డిఇడి)లచే నిర్వహించబడుతున్న ఈ విద్యా సంస్థ యొక్క ఎడ్యుకేషన్ సిస్టం మొత్తం కార్పొరేట్ స్టైల్‌లో ఉంటుంది. చక్కని క్లాస్ రూమ్‌లు, ప్రతి రూమ్‌లో ఒక టివి.. విశాలమైన ఆట స్థలం. అర్హతకలిగిన ఉపాధ్యాయులు, సాంస్కృతిక కార్యక్రమాలు, సంగీతం, నృత్యంలో శిక్షణ, క్రీడలు, స్కాట్ అండ్ మిలటరీ శిక్షణ, గన్ షూటింగ్ ఆర్చరీ, షార్ట్ ఫిల్మ్ వంటి విద్యార్థులకు ఉపయోగపడే అన్ని రంగాల్లోనూ ఇక్కడ విద్యార్థులను తీర్చిదిద్దుతారు. కంప్యూటర్ ల్యాబ్, సైన్స్ ల్యాబ్, లైబ్రరీ వంటి అత్యాధునిక సౌకర్యాలు ఇక్కడ ఉంటాయి. అలా ఇక్కడ విద్యతో పాటు సామాజిక విలువలు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు. ప్రతి ఏటా ఒక మంచి మెసేజ్ ను ఇస్తూ విద్యార్థులతో తీసే షార్ట్ ఫిలిం స్కూల్ యొక్క ప్రత్యేకతను చాటుతుంది. ఈ ఏడాది నిర్మించిన సునీత విలియమ్స్ అనే షార్ట్ ఫిలిం అనేకమంది ప్రముఖుల ప్రశంసలందుకుంది. అందరికీ అందుబాటులోకి విద్యను తీసుకురావాలి అనే లక్ష్యంతో గత 16 ఏళ్ల నుంచి అతి తక్కువ ఫీజులతో కార్పొరేట్‌తో పోటీ పడుతూ ఈ పాఠశాల 1500 మందికి పైగా విద్యార్థులు, 50 మందికి పైగా టీచర్లతో చుట్టుపక్కల అనేక మండలాల్లోని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తోంది. ఒక్క రూపాయి కూడా ప్రతిఫలం ఆశించకుండా విద్యార్థులకు సేవ చేయడమే తమ లక్ష్యమని ప్రిన్సిపల్ లక్ష్మీ గణేష్ తెలియజేశారు. పదవ తరగతి ఫలితాల్లో కూడా 100 శాతం ఫలితాలు సాధించడంతోపాటు 579 అత్యధిక మార్కులు సాధించి పదవతరగతి మొత్తం 57 మంది విద్యార్థులకు గానూ 44 మందికి పైగా విద్యార్థులకు 500 మార్కులు దాటి రావడం ఇక్కడి నాణ్యమైన చదువుకు నిదర్శనం. ఈ ఏడాది టెన్త్ పరీక్షల్లో స్కూల్ ఫస్ట్ - కె.సాత్విక్ 579, టి.అభిషేక్ 579 , స్కూల్ సెకండ్ - ఎ.శిరీష 577, స్కూల్ థర్డ్-సి.హెచ్.ప్రవల్లిక, కె.ప్రసన్న 576 మార్కులు సాధించారు.



శ్రీరామ పబ్లిక్ స్కూల్

ఇప్పటి వరకూ తీసిన షార్ట్ ఫిల్మ్‌లు

- ఆడపిల్ల (మండల విద్యాశాఖ ప్రశంస)
- మనవడు తెచ్చిన మార్పు (రాష్ట్ర స్థాయి అవార్డు)
- పున: ప్రతిష్ఠ (జాతీయ స్థాయి అవార్డు)
- పరమానందయ్య శిష్యులు
- మోగిన గంటలు (నంది అవార్డు నామినేషన్)
- ఈ మనుషులు మాకొద్దు
- జై జవాన్
- భగత్ సింగ్
- కలాం సలాం
- సునీత విలియమ్స్

షూటింగ్‌లో విద్యార్థులకు శిక్షణ

స్కూల్ ప్రత్యేకతలు

- అతి తక్కువ ఫీజుతో నాణ్యమైన విద్య
- ఏ తరగతి వారికైనా సంవత్సరానికి రూ.8 వేలే ఫీజు
- పుస్తకాల బ్యాగ్ ఉచితం
- విశాలమైన తరగతి గదుల్లో అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో విద్యాబోధన
- ప్రతీ విద్యార్థి పైనా ప్రత్యేక శ్రద్ధ
- క్రమశిక్షణతో కూడిన ఒత్తిడి లేని విద్య
- స్కౌట్, ఎన్‌సిసి శిక్షణా తరగతులు
- చిన్నపిల్లలకు పార్కు సదుపాయం
- నృత్యం, పాటలు పాడటం పై ప్రత్యేక ఉపాధ్యాయులచే శిక్షణ షార్ట్ ఫిలిం మేకింగ్‌పై శిక్షణ
- కర్సివ్ రైటింగ్‌పై ప్రత్యేక ఉపాధ్యాయులు శిక్షణ

డ్రంక్ అండ్ డ్రైవ్‌పై కేసుల నమోదు

ప్రజాశక్తి - జగ్గంపేట

మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కేసులు నమోదు చేసి కోర్టులో హాజరుపర్చగా జరిమానాలు విధించినట్లు సిఐ వైఆర్‌కె.శ్రీనివాస్ తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా సర్కిల్ పరిధిలోని వివిధ ప్రదేశాల్లో శుక్రవారం వాహనాలను తనిఖీ చేశామన్నారు. తాగి వాహనాలు నడుపుతున్న 12 మందిని పట్టుకుని కోర్టులో ప్రవేశ పెట్టగా వారిలో నలుగురికి ఒక్కొక్కరికీ రూ.పది వేల చొప్పున జరిమానా విధించారని, 8 మందికి 3 రోజులు జైలు శిక్ష విధించారని తెలిపారు. పబ్లిక్ ప్లేసెస్‌లో తాగుతున్న నలుగురినికోర్టులో హాజరు పరచగా ఒక్కొక్కరికీ రూ.500 చొప్పున ఫైన్ విధించారన్నారు.

1 నుంచి రేషన్ షాపుల వద్ద సరుకుల పంపిణీ

ప్రజాశక్తి - రావులపాలెం

రేషన్ సరుకులు పంపిణీ జూన్ ఒకటో తేదీ నుండి రేషన్ షాపుల వద్దే జరుగుతుందని కార్డుదారులు షాపులకు వెళ్లి రేషన్ సరుకులు తీసుకోవాలని తహశీల్దార్ బిఎం.ముక్తేశ్వరరావు తెలిపారు.స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో రేషన్ డీలర్లతో జరిగిన సమావేశం ఏర్పాటు చేసారు. తహశీల్దార్ మాట్లాడుతూ ఎండియు వాహనాలను తొలగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జిఒ విడుదల చేసిందని పాత పద్ధతిలోనే రేషన్ షాపులు ఇకపై నిర్వహించన్తారన్నారు. కార్యక్రమంలో ఎం.ఎస్.ఓ.వెంకటేశ్వరరావు, సీనియర్ అసిస్టెంట్ రవి కుమార్ ,రెవిన్యూ అధికారులు, రేషన్ షాప్ డీలర్స్ తదితరులు పాల్గొన్నారు. **ఆలమూరు:** రేషన్ షాపులకు ప్రభుత్వం సరఫరా చేసే సరుకులను జూన్ 1 నుంచి లబ్ధిదారులకు పంపిణీ చేయడానికి డీలర్లు సమాయత్తం కావాలని ఎంఎస్‌ఒ సిహెచ్.ఎస్. గాయత్రి పద్మ అన్నారు. మండల పరిధిలో ఉన్న రేషన్ షాపులను శుక్రవారం ఆమె క్షేత్రస్థాయిలో వీఆర్వోలతో కలిసి పరిశీలించి, డీలర్ల వివరాలను యాపులలో అప్లోడ్ చేశారు.కార్యక్రమంలో వీఆర్వోలు గణేష్, కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

సబ్ స్టేషన్లలో బ్రేకర్ల సమస్యలు తొలగించాలి

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని చొప్పెల్ల విద్యుత్ సబ్ స్టేషన్ లో తరచూ ఏర్పడుతున్న విద్యుత్ బ్రేకర్ల సమస్యలను తొలగించాలని పరిధిలోని గ్రామాల ప్రజలు కోరుతున్నారకు. అధిక లోడు, విద్యుత్ ప్రమాదాలు సంభవించినప్పుడు ఈ బ్రేకర్లు ట్రిప్పు ద్వారా సహాయపడుతుంటాయని విద్యుత్ సిబ్బంది అంటున్నారు. ఇటీవల అధిక లోడు కారణంగా ఇది సరైన రీతిలో పనిచేయకపోవడంతో జొన్నాడ, మూలస్థాన అగ్రహారం గ్రామాలలో తరచూ విద్యుత్ అంతరాయం ఏర్పడటంతో గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు. ప్రస్తుతం ఇప్పుడు ఉన్న 120 నుంచి 130 కిలో వాట్స్ సామర్థ్యం గల బ్రేకర్ పై 200 వాట్స్ గల అధిక లోడు భారం పడడంతో ఈ సమస్యలు తలెత్తుతున్నాయని విద్యుత్ సిబ్బంది అంటున్నారు. ఈ బ్రేకర్ శుక్రవారం మధ్యాహ్నం అర్ధాంతరంగా పనిచేయక పోవడంతో రెండు గ్రామాల్లోను కొన్ని గంటలపాటు విద్యుత్ అంతరాయం ఏర్పడింది. దీనిపై విద్యుత్ అధికారులు మరమ్మత్తులు నిర్వహించి విద్యుత్తును సరఫరాను తాత్కాలికంగా పునరుద్ధరించారు. అలాగే ప్రస్తుతం ఏర్పాటు చేస్తున్న విద్యుత్ లైన్ల ద్వారా రెండు గ్రామాలకు వేరువేరుగా బ్రేకర్లను ఏర్పాటు చేసి విద్యుత్ సమస్యలను శాశ్వత ప్రాతిపదికన చర్యలు తీసుకొని తొలగించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

ప్రజాదర్బార్‌లో ఎంఎల్ఎ సత్యానందరావు

సామాన్యుల సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ

ప్రజాశక్తి - రావులపాలెం

సామాన్యుల సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తానని ఎంఎల్ఎ బండారు సత్యానందరావు అన్నారు. స్థానిక ఎంఎల్ఎ క్యాంపు కార్యాలయం వద్ద శుక్రవారం ఎంఎల్ఎ సత్యానందరావు ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాదర్బార్ కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రజల నుంచి 73 అర్జీలు స్వీకరించడం వచ్చాయని, ఆయా సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంఎల్ఎ సత్యానందరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గుత్తుల పట్టాభి రామారావు, టిడిపి మండల అధ్యక్షుడు కొప్పిశెట్టి ప్రసాద్, పడాల బులి కొండారెడ్డి, ధరణాల రామకృష్ణ, కాసా విజయసాగర్ తదితరులు పాల్గొన్నారు.

పుంత రోడ్డును అభివృద్ధి చేయాలి

ప్రజాశక్తి - ఆలమూరు

గుమ్మిలేరు గ్రామ శివారున ఉన్న జైన్ దేవాలయం నుండి తాడి నాని పశువులపాక వరకు ఉన్న పుంత రోడ్డును తాత్కాలిక మరమ్మతులు చేయించి, అభివృద్ధి చేయాలని ఆ గ్రామ సర్పంచ్ గుణ్ణం రాంబాబు కోరారు. ఈ మేరకు శుక్రవారం కొత్తపేట ఎంఎల్ఎ బండారు సత్యానందరావుకు రావులపాలెం క్యాంపు కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో సర్పంచ్ రాంబాబు వినతి పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు. సర్పంచ్ రాంబాబు మాట్లాడుతూ వర్షాల సమయంలో పుంత రోడ్డు అధ్వానంగా తయారైందన్నారు. దీంతో రైతులు తమ రాకపోకులకు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నార న్నారు. నిధులు మంజూరు చేసి తాత్కాలికంగా గ్రావెల్ రోడ్డు నిర్మించాలని ఎంఎల్ఎ బండారును కోరినట్లు ఆయన తెలిపారు. దీనిపై ఎంఎల్ఎ బండారు సానుకూలంగా స్పందిస్తూ తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సర్పంచ్ రాంబాబు తెలిపారు.

అవార్డుకు రామారావు ఎంపిక

ప్రజాశక్తి -ఐ.పోలవరం

పాత్రికేయ రంగంలో విలేకరిగా పనిచేస్తున్న గొర్రెల వెంకట రామారావుకు ఇంటిగ్రల్ హ్యూమనిస్ట్ అవార్డుకి ఎంపిక చేసినట్లు ప్రజ్ఞా సాహితి వ్యవస్థాపకులు డాక్టర్ పుల్లెపు వెంకటేశ్వరరావు తెలిపారు. శుక్రవారం విలేకర్లతో మాట్లాడుతూ ప్రతి ఏటా నా పుట్టిన రోజు వేడుకల్లో ముఖమైన వారిని గుర్తించి అవార్డులను ఎంపిక చేస్తున్నామని అన్నారు. జూన్‌లో ఐ.పోలవరం ఒక కార్యక్రమంలో జనమిత్ర సంపాదుకులు పి.విష్ణుమూర్తి, తదితరుల చేతుల మీదుగా రామారావుకు అవార్డును అందజేస్తామన్నారు.

శిథిలావస్థలో సూర్యారావుపేట వంతెన

- ఒఎన్‌జిసి కార్యకలాపాలే కారణం
- భయబ్రాంతులకు గురవుతున్న ప్రయాణికులు, గ్రామ ప్రజలు
- పట్టించుకోని ఆ శాఖ అధికారులు

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని చింతలూరు నుండి సూర్యారావుపేట వెళ్లే ఆర్ అండ్ బి రహదారి సుమారు మూడు కిలోమీటర్ల మేర పొడవుతో విస్తరించి ఉంది. ఈ మార్గంలో ఉన్న ప్రధాన కాలువ పై నిర్మించి ఉన్న వంతెన ఇటీవల ఒఎన్‌జిసి కార్యకలాపాలతో శిథిలావస్థకు చేరుకుంది. సుమారు 1000 మంది ఓటర్లు ఉన్న ఈ గ్రామానికి రాకపోకల కోసం ఇదే ప్రధాన రహదారిగా ఉంది. ఈ మార్గం ద్వారానే నిత్యం గ్రామస్తులంతా ప్రయాణిస్తూ వారి వారి పనులు పనులు నిమిత్తం దూర ప్రాంతాలకు వెళ్లి ముగించుకొంటూ వస్తుంటారు. ఈ క్రమంలో ఓఎన్జిసి కార్యకలాపాలకు శిథిలావస్థకు చేరిన ఈ వంతెన మీదుగా ప్రయాణం సాగించాలంటే వారంతా బయందోళనకు గురవుతున్నారు. దీనిపై ఆ గ్రామస్తులు ఒఎన్‌జిసికి తమ భయాన్ని వ్యక్తం చేస్తూ పలుమార్లు విజ్ఞప్తి చేసిన పట్టించుకున్న దాఖలాలు లేవని వారు ఆవేదన చెందుతున్నారు. ఇకనైనా పాలకులు స్పందించి ఈ వంతెన దుస్థితిని పరిశీలించి చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఇంత జరుగుతున్న నిత్యం ఏదో ఒక సమయంలో ఒఎన్‌జిసికి చెందిన భారీ వాహనాలు తమ రిగ్గు వద్దకు వెళ్లి రావడం జరుగుతూనే ఉందని గ్రామస్తులు అంటున్నారు. ఈ క్రమంలో వంతెన ఎప్పుడు కూలిపోతుందోనన్న భయాందోళనకు గ్రామస్తులు గురవుతున్నారు. ఇకనైనా ప్రజా ప్రతినిధులు అధికారులు స్పందించి వంతెనను వేగవంతంగా నిర్మించి అందజేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

సూర్యారావుపేట రహదారిలో ప్రధాన కాలువపై వంతెన (ఇన్‌సెట్)లోబయటకు కనిపిస్తున్న ఊచలు

నిత్యం భారీ వాహనాల రాకపోకలు

ఒఎన్‌జిసికి చెందిన భారీ వాహనాలు ఈ వంతెనపై నిత్యం ప్రయాణిస్తున్నాయి. దీనితో వంతెన శిథిలావస్థకు చేరుకుంది. ఇది అత్యంత ఆవశ్యకతతో కూడిన గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారికి చెందిన వంతెనగా ఉంది. దీనిపై ఒఎన్‌జిసి అధికారులకు గ్రామస్తులు పలుమార్లు వినతులు అందజసినా సంస్థ ఇప్పటికీ స్పందించలేదు. ఇకనైనా ఉన్నత అధికారులు తక్షణమే స్పందించి మా గ్రామానికి వెళ్లే రహదారిని, వంతెనను నూతనంగా నిర్మించేలా చర్యలు తీసుకోవాలి.

- కాల జయరాజు, సూర్యరావుపేట, ఆలమూరు మండలం

వంతెన ఏ సమయంలోనైనా కూలిపోవచ్చు



భారీ వాహనాల రాకపోకలు ఆగలేనందున ఏ సమయంలోనైనా ఆ వంతెన కూలిపోవచ్చు. నిత్యం గ్రామస్తులకు ఇదే ప్రధాన రహదారి కావడంతో వంతెన వద్దకు చేరుకునేసరికి ఆందోళన చెందుతున్నాం. ఇదంతా ఒఎన్‌జిసి కార్యకలాపాలతోనే వంతెన శిథిలావస్థకు చేరింది. ఆ సంస్థ స్పందించి వంతెనతో పాటు ప్రధాన రహదారిని పునర్నిర్మించాలి. లేని పక్షంలో ఒఎన్‌జిసి రిగ్గు ఎదుట గ్రామస్తులంతా బయటాయించి నిరసనలు తెలియజేస్తామని హెచ్చరించారు.

-కాలా ప్రసాద్, సూర్యరావుపేట, ఆలమూరు మండలం

వాడివేడిగా మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి - రామచంద్రపురం

తీవ్ర వాదోపవాదాలు మధ్య మున్సిపల్ కౌన్సిల్ సమావేశం శుక్రవారం వాడిగా వేడిగా జరిగింది. మున్సిపల్ చైర్మన్ గాదంశెట్టి శ్రీదేవి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ కెవిఎస్ఎన్.రాజు 15 అంశాలపై చర్చించారు. సమావేశంలో నాలుగు అంశాలకు సభ్యులు ఆమోదం తెలపగా ఐదవ అంశంలో పురపాలక సంఘ ఖాళీ స్థలంలో గల చెరువును పూడ్చి రూ.1 కోటి రూ.50 లక్షల సి ఎస్ ఆర్ నిధులతో నెట్ క్రికెట్, ఓపెన్ జిమ్, పిరమిడ్ ధ్యాన కేంద్రం, మహిళా స్వయం సహాయక సంఘాలకు వ్యాపారాలు చేసుకునేందుకు వీలుగా షెడ్లు నిర్మించడం, వాకింగ్ ట్రాక్ నిర్మాణం చేపట్టాలని నిధులను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తీసుకువచ్చారని సభలో వివరించారు. రామచంద్రపురం పురపాలక సంఘ పరిధిలో గల 23వ వార్డులో చెరువుగట్టు వెంబడి గల పొరపాలక సంఘం ఖాళీ స్థలంలో సీఎస్సార్ నిధులు రూ 1.50 కోట్లు తో నిర్మించే పనులకు ఆమోదం తెలపాలని మంత్రి ఆదేశించారు. అయితే చెరువుగట్టును పూడ్చి కట్టడాలు ఎలా కడతారని కౌన్సిల్ సభ్యులు పలువురు ప్రశ్నించారు. చెరువులు పూడ్చి భవనాలు నిర్మించేందుకు అనుమతులు లేవని, కాదని నిర్మించిన కాంట్రాక్టర్ కు సొమ్ములు రావని వైస్ ఛైర్మన్ కొలమూరు శివాజీ, పెంటపాటి శ్రీను, గుబ్బల లక్ష్మీ గణపతి రావ్‌తో పటు కొందరు వ్యతిరేకించారు. దీంతో జనసేన పార్టీ సభ్యులు అంకం శ్రీను, కవల నానాజీలు అభివృద్ధి పనులను అడ్డుకోవద్దని వెంటనే పనులకు ఆమోదం తెలపాలని సభలో ధ్వజమెత్తారు. గతంలోనూ ఇక్కడ గల చెరువు గట్టుపై పనులకు ఆమోదాలు రాలేదని, రెవెన్యూ సిబ్బంది ఇతర అనుమతులు తీసుకున్న తర్వాతే పనులకు ఆమోదం తెలపాలని సభ్యులు పట్టుబట్టారు. దీనిపై ఛైర్‌పర్సన్ శ్రీదేవి మాట్లాడుతూ నిబంధనల ప్రకారం చెరువుల్లో శాశ్వత కట్టడాలు నిర్మించ రాదని, నిబంధనలను ఉల్లంఘిస్తే నిర్మాణాలు చేపట్టిన ఉపయోగం ఉండదని దీనిపై రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ కూడా వివరించారని ఆమె తెలిపారు. దీనిపై కమిషనర్ రాజు మాట్లాడుతూ మంత్రి అనుమతుతోకలెక్టర్ తోను ఇతర సిబ్బందితో మాట్లాడి అనుమతులు తీసుకుంటామని వివరించారు. దీనిపై పూర్తి అనుమతులు వచ్చిన తర్వాత ఆమోదించాలని లేదంటే కాంట్రాక్టర్‌కు బిల్లులు రావని సభ్యులు తెలపడంతో తీర్మానాన్ని కౌన్సిల్ వాయిదా వేసింది. అనంతరం జరిగిన సమావేశంలో మెయిన్ రోడ్లలో స్పీడ్ బ్రేకులు వేయడానికి, మురగు కాలువల్లో సిల్క్ తొలగించేందుకు, సర్కులేషన్ నమూనాలతో రోడ్లు నిర్మించేందుకు సచివాలయాద్భవనాలకు అద్దె చెల్లించేందుకు, వివిధ ప్రదేశాల్లో వేస్ట్ తొలగించేందుకు యోగాంధ్ర కార్యక్రమం నిర్వహణకు నిధులు మంజూరు చేస్తూ తీర్మానించారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు, అధికారులు, పాల్గొన్నారు.

వైస్ ఛైర్మన్ కొలమూరు శివాజీ, కవల నానాజీల వాగ్వాదం

బయట వ్యక్తులు మాట్లాడ వద్దు

శుక్రవారం పట్టణంలో జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో బయట వ్యక్తులు మాట్లాడకూడదని వైస్ ఛైర్మన్ కొలమూరు శివాజీ పలుమార్లు సమావేశంలో మాట్లాడారు. అయినప్పటికీ పలు అంశాల్లో కలుగజేసుకుని కొందరు మాట్లాడటంతో ఆయన ఛైర్పర్సన్ ముందుకు వెళ్లి నేలపై బైఠాయించారు. బయట వ్యక్తులు మాట్లాడవద్దని వారిని బయటికి పంపించాలని పట్టుపట్టారు. దీంతో ఛైర్‌పర్సన్ కలగ చేసుకుని బయట వారు మాట్లాడొద్దని సముదాయించడంతో తిరిగి శివాజీ తన కేటాయించిన సీట్ లో కూర్చున్నారు.

120 మందికి ఉచిత వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - మండపేట

ఏడిద గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించి 120 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. మండపేట రమాదేవి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వైద్య శిబిరాన్ని ఏడిద టిడిపి అధ్యక్షులు వీర్రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన వైద్య శిబిరంలో డాక్టర్ మీసాల రమాదేవి పలు వ్యాధులకు సంబంధించి 120 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. వ్యాధుల పట్ల అవసరమైన వారికి ఉచితంగా ఆపరేషన్ చేయడం జరుగుతుందని డాక్టర్ రమాదేవి తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏడిద గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు రామిశెట్టి రాజా, గ్రామ పెద్దలు గొడవర్తి ఎర్రబ్బు, మేకా జేజి బాబు, కూటమి నాయకులు వాసంశెట్టి రమణ, ముగ్గుల్ల కాలి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలపై సిఎంకు వినతిపత్రం అందజేస్తాం

ప్రజాశక్తి - ఆలమూరు

ఈనెల 31న కాట్రేనికోనలో జరిగే సీఎం పర్యటనలో భాగంగా అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యారంగ సమస్యలపై సిఎం చంద్రబాబుకు వినతి పత్రం అందిస్తామని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వెంకట్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన జిల్లా కార్యవర్గం సమావేశం వెంకట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రవికుమార్, జిల్లా నాయకులు సతీశ్, సాయిరాం, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యమైన సమాజం కోసమే యోగాంధ్ర

ప్రజాశక్తి - అమలాపురం

ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణమే యోగాంధ్ర లక్ష్యమని జెసి టి.నిషాంతి అన్నారు. శుక్ర వారం స్థానిక కలెక్టరే ట్ నందు ఎంపిడిఒలతో సమావేశం నిర్వహించి గ్రామ మండల స్థాయిలో యోగాంధ్రకు సంబంధించి రిజిస్ట్రేషన్, శిక్షణలు యోగ పోటీలు, పర్యాటక దేవాలయాలలో గ్రాండ్ ఈవెంట్లు నిర్వహణ అం శాలపై సమీక్షించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి రాజకుమారి, డి ఎల్ డిఒ రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

NAME CHANGE

I, AMMATI JAGADEESH, S/o. Apparao, previously called AMMATI JAGADEESWARARAO, Resident of 2-60/1, Venkatapuram, N.Suravaram Post, Tuni Mandal, East Godava District, 533401, AP., I have changed my name from **AMMATI JAGADEESWARARAO** (Old Name) to **AMMATI JAGADEESH.** (New Name). Hence forth I will be called as **AMMATI JAGADEESH** S/o. Apparao, for all purposes.

Notice to the J.Dr. Under Order 5 Rule 20 CPC

In the Court of the Principal Senior Civil Judge, Rajahmundry

E.P. No. 31/2024
O.S. No. 169/2009

Between:
Jupudy Madhu Babu, S/o. late Venkateswara Rao, Hindu, aged 60 years, Business and Resident of Jupudivari Street, Rajahmundry ***...DHr/ Defendant***

AND

Gelli Hema Seshu Prabhavathi, W/o. late Roopnadh, Hindu, aged 68 years, and resident of D.No. 76-1-9, Gandhipuram, Rajahmundry ***...JDr/ Plaintiff***

Notice to JDr:
Gelli Hema Seshu Prabhavathi, W/o. late Roopnadh, Resident of D.No. 7-1-9, Gandhipuram, Rajahmundry.

పై నంబర్ కేసులో కోర్టు వారు మీకు ఎన్నిసార్లు నోటీసులు కోర్టు ద్వారా, పోస్టు ద్వారా పంపినప్పటికీ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున, మీకు నోటీసు అమలుకు Substituted Service నిమిత్తం ఈ పేపర్ ద్వారా పబ్లికేషన్ ఆర్డర్ వేసినారు. కావున పై నంబర్ కేసులో మీరు **ది. 02-7-2025న పై కోర్టులో ఉదయం 10.30 ని॥లకు** హాజరు అయ్యి మీ అభ్యంతరాలను దాఖలు చేయని ఎడల మిమ్ములను పిలిచి Exparte చేయుదురు అని ఇందుమూలముగా తెలియచేయడమైనది.

APPANA VENKATESWARA RAO
Advocate for the DHr
Rajahmundry, Cell: 9246651550

దస్తావేజులు పోయినవి

కాకినాడ జిల్లా, జగ్గంపేట మండలం, గుర్రంపాలెం గ్రామానికి చెందిన పోలం సూర్యకాంతం, W/o. నూకరాజు అను నాకు సర్వే నెంబర్ 323/2 లో 0.33 సెంట్లు భూమి కలదు. ఆ భూమికి సంబంధించిన దస్తావేజులను తీసుకుని గుర్రంపాలెం గ్రామం నుండి జగ్గంపేటకు ది. 27-05-2025వ తేదీన ఆటోలో వస్తుండగా పోవడం జరిగింది. ఆ **దస్తావేజు నెంబర్ 1435/2014.** ఎవరికైనా దొరికినచో ఈక్రింది అడ్రస్సుకు అందించగలరు.

పోలం సూర్యకాంతం
గుర్రంపాలెం, జగ్గంపేట మండలం
సెల్: 9704815482

లింక్ డాక్యుమెంట్ పోయినవి

కాకినాడ రూరల్ మండలం, తూరంగి గ్రామానికి చెందిన బొంగరాల పార్వతి ఆమె తల్లి రెడ్డి సత్యవతి కి చెందిన **దస్తావేజు నెంబర్ 4743/1982.** సర్వే నెంబర్ 121, 100 గజాల డాబా ఇల్లు గల ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ ది. 02-5-2025వ తేదీన రంగంపేట మండలం, వడిశలేరు నుండి కోటపాడు వెళ్తుండగా మార్గ మధ్యలో పడిపోయినవి. దొరికినవారు ఈక్రింద అడ్రస్‌కు సమాచారం ఇవ్వగలరు.

రెడ్డి సత్యవతి
సెల్: 9573809807

వేలం ప్రకటన

మహారాజశ్రీ 1వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, రాజమహేంద్రవరం

E.P. 36/2024
O.S. 28/2023

Between:
రొక్కం నరసింహారావు ***...DHr***
మరియు
పైలా గోవిందరాజులు ***...JDr***

పై నెంబరు గల E.P. పిటిషన్‌లో డిక్రీ బాకీ సొమ్ము వసూలు నిమిత్తం ఈ దిగువ ఉదహరించిన JDr యొక్క E.P. పిటిషన్ షెడ్యూలు దాఖలా ఆస్తిని పైన తెలిపిన కోర్టు వారి సమక్షంలో **ది. 26-06-2025వ తేదీన ఉదయం గం॥ 10.30** ని॥ల లగాయితు బహిరంగ వేలం జరుగును. కావలసినవారు వచ్చి వేలం పాటలో పాల్గొని పాడుకోవచ్చును. పాట షరతులను కోర్టు నజారత్ గారిని అడిగి తెలుసుకొనవచ్చును.

వేలం కాబడు షెడ్యూలు ఆస్తి

A - SCHEDULE

East Godavari District, Kadiam Sub - Registry, Rajamahendravaram Rural Mandal, Bommuru Gram Panchayath, Bommuru Village, Nannaraju Nagar layout situated in R.S. No. 54 in a total extent of Ac. 8.24 cts. in the plots of the layout plan New D.No. 102-5-185 nearby No. 4 including the plot old D.No. 5-199 in extent of 480 sqys, plots approved by Bommuru Gram Panchayat, Stilt+G+2 Lakshmi Residency Residential Group house building bounded by:

EAST: Plot No. 5 site - 70 ft. **SOUTH:** 12 ft. wide road - 61.9 ft. **WEST:** Koppisetti Satish Chandra Plot No. 3 site - 70 ft. **NORTH:** 12 ft. wide road - 619 ft.

With all easementary rights, path ways, water sources, sheds, electricity service connection etc.,

B - SCHEDULE

The above said A Schedule total 480 sqys in the name of Lakshmi Residency compriges stilt+G+2 constricted group house building in such as group floor South East Corner 1000 sft (including stair case balconies, car parking and common areas) the following boundaries are Flat No. 103.

EAST: Open to Sky. **SOUTH:** Open to Sky. **WEST:** Stair case, main enterence, common corridor. **NORTH:** Common wall between this Flat and Flat No. 104

There are boundaries between 1000 sft of Flat No. 103.

With all easementary rights, path ways, water sources, sheds, electricity service connection etc.,

Value of the A and B Schedule Property Rs. 20,00,000/-

DHr విలువ : రూ. 20,00,000/-
అమీనా విలువ : రూ. 30,00,000/-
మార్కెట్ విలువ : రూ. 19,00,000/-
JDr విలువ : ఇవ్వలేదు

(శ్రీ కోర్టు వారి ఆర్డరు మేరకు)

K.VISHNU PRIYA
Advocate, D.No. 69-7-1/A
Bhaskar Nagar
Rajahmundry Rajahmundry
Dt:30-5-25 Cell: 93984 04352

వసతి గృహం మరమ్మతు పనుల పరిశీలన

ప్రజాశక్తి - అంబాజీపేట

గంగలకుర్రు సమీకృత బాలుర వసతి గృహంలో చేయుచున్న మరమ్మతు పనులను ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు స్థానిక ఎంపిటిసి సభ్యుడు నెల్లి ఏడుకొండలు తో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పలు సూచనలు ఇస్తూ నాణ్యతతో పనులు చేపట్టాలన్నారు. పెయింటింగ్ వర్క్ ఎంత వరకు వచ్చింది పరిశీలించారు. పాఠశాలలు తెరిచే నాటికి పూర్తి చేయాలన్నారు.

పనులు పరిశీలిస్తున్న ఎంపిపి

నదీ కోత నివారణను బోట్ పై పరిశీలిస్తున ఎంఎల్ఎ గిడ్డి

నదీ కోత నివారణకు కార్యాచరణ రూపొందించాలి

ప్రజాశక్తి - మామిడికుదురు

నదీ కోత నివారణకు శాశ్వత పరిష్కార మార్గంగా కార్యాచరణ రూపొందించాలని పి. గన్నవరం ఎంఎల్ఎ గిడ్డి సత్యనారాయణ అధికారులను ఆదేశించారు పాశర్లపూడి వద్ద గోదావరి నదీ కోత తీవ్రంగా ప్రభావితమవుతున్న పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని శుక్రవారం ఎంఎల్ఎ స్వయంగా బోటులో ప్రయాణిస్తూ నదీ కోత తీరప్రాంతాన్ని పరిశీలించారు. రైతు లు ఎదుర్కొంటున్న పరిస్థితులను దగ్గరగా గమనించిన ఆయనకు దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని స్థానికులు వివరించారు నదీ కోత నివారణకు సంబంధించిన పూర్తి స్థాయి నివేదికను రూపొందించి డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, సిఎం చంద్రబాబు నాయుడు.దష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లూటుకుర్రు సర్పెంచ్ అడబాల రామ సత్యనారాయణ, పినిసెట్టి రామచంద్రశేఖర్, తుండూరి బుజ్జి, పాశర్లపూడి మాజీ సర్పంచ్ కొనుకు నాగరాజు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

చీమలదిబ్బ రోడ్డులో భారీ వాహనాలు అనుమతించొద్దు

ప్రజాశక్తి - రామచంద్రపురం

ఇసుక లారీల వేగాన్ని నియంత్రించాలని, వేగాయమ్మ పేట చీమలదిబ్బ కాలువగట్టు రహదారిపై వాహనాలను అనుమతించవద్దని శుక్రవారం ధర్నా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఎల్లమిల్లి సతీష్ కుమారి, అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో చీమల దిబ్బ గ్రామం వద్ద వాహనాలు నిలుపుదల చేశారు. అఖిలభారత రైతులు సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నాయకులు వెంటపల్లి భీమ శంకరం, వెంకటయపాలెం సర్పంచ్ ఎల్లమిల్లి సతీష్ కుమారి రవి కుమార్, వేగయమ్మ పేట సర్పంచ్ అంబటి తుకారం, వైసిపి నాయకులు వాసంశెట్టి శ్రీనివాస్ కుమార్ శ్యామ్ ఐఎఫ్టియు నాయకులు చింతా రాజారెడ్డి మాట్లాడుతూ తదితరులు మాట్లాడారు. సీమల దిబ్బ గ్రామ రోడ్డుమీదుగా ఇసుక లారీలు భారీ లోడుతో వెళ్లడం వల్ల ప్రయాణికులు రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు. ఆర్ అండ్ బి అధికారులు స్పీడ్ బేకర్స్ ఏర్పాటు చేసి ప్రమాదాలు జరక్కుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అనసూయ వెంకటరమణ. ఇళ్ల సత్యనారాయణ. గణపతి. రాయుడు కృష్ణ. తదితరులు పాల్గొన్నారు.

సిఎం పర్యటన బహిష్కరణకు పిలుపు

మాల మహానాడు జెఎసి నాయకులు

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

ఎస్సి వర్గీకరణకు అనుకూలంగా వ్యవహరించడాన్ని నిరసిస్తూ రాష్ట్ర కూటమి ప్రభుత్వంలో ఉన్న టిడిపి, బిజెపి, జనసేన పార్టీల మాలలు శనివారం ముమ్మిడివరం నియోజకవర్గం చెయ్యేరు గున్నేపల్లి లో నిర్వహిస్తున్న సిఎం చంద్రబాబు పర్యటనను బహిష్కరించాలని మాల మహానాడు జెఎసి నాయకులు పిలుపునిచ్చారు. ఎస్.కొత్తపల్లి నల్లా వారి పేటలో శుక్రవారం మాల మహానాడు మండల అధ్యక్షులు కొంకి వెంకట బాబ్జి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. తొలుత గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన మాల మహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు పివి.రావు విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా మాలమహానాడు అధ్యక్షులు జల్లి శ్రీనివాసరావు, మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి నాతి శ్రీనివాసరావు మాట్లాడ ఏకపక్షంగా ఎస్ సి వర్గీకరణ చేసిన చంద్రబాబుకు ఇటు న్యాయపరంగా అటు రాజకీయ పరంగా మాలలు బుద్ధి చెప్పే రోజులు త్వరలో దగ్గర పడ్డాయని హెచ్చరించారు. అనంతరం పివి.రావు విగ్రహాన్ని ఏర్పాటు చేసిన యాళ్ళ సత్యనారాయణ కుమారుడు పల్లయ్య దంపతులను నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల జెఎసి కన్వీనర్ కుంచే బాబులు, పులపర్తి వెంకటేశ్వరావు, గిడ్ల రమేష్, గోసంగి తాతాజీ, నల్లా రవికుమార్, దోనిపాటి సతీష్, మాదే పండు, కుంచే వినాయకరావు, నల్లా చంద్రశేఖర్, గోసంగి శ్రీనివాసరావు, చీకురుమిల్లి నాగబాబు, నల్లా బాబి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికే పిజిఆర్ఎస్

ప్రజాశక్తి - మండపేట

ప్రజా సమస్యలు తీర్చడానికే రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, ఎంఎల్ఎ వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. శుక్రవారం మండపేట టిడిపి కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ వేగుళ్ళ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా మండపేట పట్టణంలో గొల్లపుంత కాలనీలో ఉన్న టిడ్కో గృహాలకు విద్యుత్ సరిగ్గా రావడంలేదని మహిళలు వచ్చి ఫిర్యాదు చేశారు. వెంటనే ఎంఎల్ఎ వేగుళ్ల విద్యుత్ అధికారులతో మాట్లాడి సమస్యలను సత్వరమే పరిష్కరించాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. అంగర ముస్లిం సంఘమునకు శ్మశాన వాటికలో విశ్రాంతి భవనం నిర్మాణానికి అర్జీ రావడం వచ్చిందన్నారు. వివిధ సమస్యల పరిష్కారానికి అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఎంఎల్ఎ హామీ ఇచ్చారు.

In the Court of the Ist Additional Junior Civil Judge at Kakinada

O.S. No. 663/2024

Between:
Medapati Rama Reddy ***...Plaintiff***

AND

Jakka Veera Venkata Satyanarayana and Another ***...Defendants***

To:
D-1: Jakka Veera Venkata Satyanarayana, S/o. Venkata Rao, aged 53 years, D.No. 6-28, Peddada, Pedapudi Mandal, Kakinada District.

పై నెంబరు దావాలో 1వ ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది. 16-6-2025వ సం॥ తేదీకి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు గారి ద్వారా గాని హాజరు అయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని ఎడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

టి.వెంకటరెడ్డి, అడ్వకేట్
కాకినాడ, సెల్: 9247790975

మహారాజశ్రీ తూ॥గో॥జిల్లా 9వ అ॥ జిల్లా జడ్జి, రాజమండ్రి కోర్టులో

I.A. 1408/24
O.S. 136/12

Between:
Vattikuti Satya Sairam Prasad, S/o. late Appa Rao, D.No. 2-109, Kadiyam (M) ***...Petitioner***

AND

To:
Koppula Rajasekhara Reddy, S/o. Seshi Reddy, D.No. 9-159, Kadiyam, Kadiyam Mandal. ***...1st Respondent***

పై నెంబరు పిటిషనులో 1వ రెస్పాండెంటు అయిన మీకు నోటీసు నిమిత్తం **19-6-2025కి వాయిదా అయి వున్నది.** అందు విషయమై మీకు ఏమయినా ఆక్షేపణలు వున్నచో వాయిదా రోజున **ఉదయం 10.30 గం॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరు అయి తెలియపర్చుకోవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

(By Order Court)

మద్దూరి శివ సుబ్బారావు
మద్దూరి శివరామ శశిభూషణ్
రాజమండ్రి అడ్వకేట్స్,
30-5-2025 రాజమహేంద్రవరం

మహారాజశ్రీ ముమ్మిడివరం సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో

E.P. 5/2024, O.S. 85/2022

Between:
Vasamsetti Venkata Rao ***...DHr***

AND

Kollipara Krishna Kishore, S/o. Nagayya, Hindu, Business, age 43 years, D.No. 6-75, Mummidivaram, Mummidivaram (M), Dr. B.R.A.K.Dist., ***...JDr***

ఈ నెంబరు E.P. లో పై Dhr, JDr పై దావా చేసి డిక్రీ పొంది JDr కి చెందిన ఈ క్రింది షెడ్యూల్ దాఖల ఆస్తిని వేలమునకు తీసుకుని వచ్చుచున్నారు. సదరు వేలం **ది. 16-06-2025 సం॥రం తేదీన ఉదయం 10.30 గంటల** నుండి జరుగును. వేలంలో పాల్గొని పాట పాడుకోదలచినవారు వాయిదా తేదీన శ్రీ కోర్టు వారు ఎదుట హాజరై పాట పాడుకోవచ్చును. మిగతా వివరముల కొరకు పైన తెలిపిన శ్రీ కోర్టు వారి నజారత్ ఆఫీస్ నందు అడిగి తెలుసుకొనవలెను.

SCHEDULE

Dr. B.R.Ambedkar Konaseema District, erst-while East Gogdavari District, Mummidivaram Sub Registry, Mummidivaram Mandal, Mummidivaram Village, Mummidivaram Gram Panchayat area,

Item No-1: In Mummidivaram Village house site in R.S. No. 312/1 and 312/2 Western side an extent of Ac. 0.01 cent out of Ac. 0.02 cents out of Western side ac. 0.39 out of Ac. 1.44 1/2 cents in bounded by:

EAST: Site of Bokka Jagannadham etc. - 20.3 ft. **SOUTH:** Site of Bokka Hema Kumari - 23 ft. **WEST:** 18 feet road - 17 ft. **NORTH:** Irrigation Bodi - 24 ft.

Item No-2: In Mummidivaram Village house site in R.S. No. 312/1 and 312/2 an extent of Ac. 0.04 cent out of western side Ac. 0.39 cents out of Ac. 1.44 1/2 cents is bounded by:

EAST: Land of Grandhi Veerraju - 48.6 ft. **SOUTH:** Site of Matsa Majji Gouwri - 37 ft. **WEST:** 18 feet road - 42.6 ft. **NORTH:** Site of Bokka Hemakumari - 39.6 ft.

The above Item No. 1 and 2 total an extent of Ac. 0.05 cents of site with all easementary rights, passage rights etc., therein in this, undivided 1/2 share of defendant i.e., Ac. 0.02 1/2 cents out of Ac. 0.05 cents.

DHr's Value : Rs. 4,00,000-00
Amin Value : Rs. 15,00,000-00

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

చింతపల్లి అజయ్‌కుమార్
ముమ్మిడివరం అడ్వకేట్, టి.టి.ఆర్.నగర్
27-5-2025 ముమ్మిడివరం